


సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం, 21 ఆగస్టు 2025

8 పేజీలు


# గోదావరి పరవళ్ళు-పునరావాసానికి పరుగులు







**వరద ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**
**క్రమంగా పెరుగుతున్న వరద**
**రహదారులపైకి చేరిన గోదావరి నీరు**

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** గోదావరి నదికి భారీగా వరద చేరుతుండటంతో ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.అల్పపీడనం ప్రభావంతో ఏలూరు జిల్లాతో పాటు గోదావరి ఎగువన కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు వాగులు, వంకలు పొంగి గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువన జలాశయాలు నిండి దిగువకు వరద విడిచి పెట్టడంతో నదీ తీర ప్రాంత వాసులకు వరద భయం పట్టుకుంది.ఆగస్టు, సెప్టెంబర్ నెల లలో ప్రతీ సంవత్సరం వరద కష్టాలు గోదావరి నది తీర ప్రాంత ప్రజలకు అలవాటు అయింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ముంపు ప్రాంతాలలో పర్యటించారు.మారుమూల గిరిజన గ్రామాలైన కట్కూరు, ఎర్ర తోగు, బోల్లపల్లి,చిట్టెం రెడ్డి పాలెం గ్రామాలకు కలెక్టర్ చేరుకొని సురక్షిత

- తరువాయి 2లో..

# కైకలూరు తాత్కాలిక సర్పంచ్ సస్పెన్షన్ : హైకోర్టు ఆదేశం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయితీ కాంట్రాక్ట్ సిబ్బంది జీతాలు చెల్లించినట్లు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇతర ఇతర ఖర్చులు చెల్లింపులు చేసినట్లు నిధులు దుర్వినియోగం చేసినట్లు సర్పంచిని సస్పెండ్ చేశారని పేర్కొనడం అన్యాయమని మేరీ నవరత్నకుమారి అన్నారు. అయితు తాత్కలిక సర్పంచ్ కె.వి.ఎన్.ఎం. నాయుడును సస్పెండ్‌చేస్తు హైకోర్ట్ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.గ్రామ పంచాయితీ రాజ్ చట్టాలు ప్రభుత్వ నిబంధనాలపై పూర్తి అవగాహన కలిగిన గ్రేడ్ వన్ స్థాయి పంచాయతీ కార్యదర్శులు 2018 ఏప్రిల్ లో సిఎఫ్ఎంఎస్ విధానం వచ్చిన దగ్గర నుండి గ్రామ పంచాయతీ కాంట్రాక్ట్ సిబ్బంది సుమారు 90 మందికి మూడున్నర సంవత్సరాలలో సుమారు 4.5 కోట్లు రూపాయలు జీతాలు చెల్లించినట్లు ఇతర ఖర్చులు నిమిత్తం సుమారు నాలుగు కోట్లు రూపాయలు

- తరువాయి 2లో..

# వరద బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్





**కుకునూర్,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గొమ్ముగూడెం లచ్చిగూడెం రేప గొమ్ము గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రంకి అధికారులు వరద బాధితులను తరలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ గొమ్ము గూడెం గ్రామానికి చెందిన 223 కుటుంబాలను లచ్చిగూడెం గ్రామానికి చెందిన15 కుటుంబాలను వేలేరు పాడు మండలంలోని

- తరువాయి 2లో..

# 'మంత్రి ' సొంత నగదుతో రూ.1.30 లక్షలతో కాలువ గట్టు పటిష్టం..





**- పార్థసారధి కృషి, పట్టుదలతో**
**1500 క్యూసెక్కుల సాగునీటి సౌకర్యం**


**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గ రైతుల కళ్ళలో ఆనందం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీరందించడంలో రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి విశేష కృషి చేశారు. తెలంగాణ నుంచి పాడేరు రిజర్వాయర్ కు సుమారు,700క్యూసెక్కుల నీళ్లువిడుదల చేయడమైనది.నూజివీడు నియోజకవర్గంలోని రైతుల సాగు కోసం 700 క్యూసెక్కులు నీరు రామచంద్రపురం 117 కాలువకు గత 6రోజుల క్రితం చేరుకోగా నూజివీడు,వేంపాడు కాలువలకు సాగు నీరు చాలదని నీరు పెంచమని తెలంగాణ ప్రభుత్వాన్ని మంత్రి కోరగా గతంలో

- తరువాయి 2లో..



# శ్రీకాకుళం జిల్లాకు గౌతు లచ్చన్న పేరు పెట్టాలి

**– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌కి ఏపీ బిసి జె.ఎ.సి వినతి**



ఏలూరు,మేజర్ న్యూస్ : ఏపీ బిసి కులాల జె.ఏ.సి సంఘం ప్రతినిధులు బుధవారం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు, ఎన్టీఆర్, వై.ఎస్.ఆర్. పేర్లతో జిల్లాలు స్థిరపరచబడ్డాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది బిసి ల ఆత్మగౌరవానికి ప్రతీకగా, బిసి చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న పేరు ఆయన జన్మస్థలమైన శ్రీకాకుళం జిల్లాకు ఇవ్వాలని, దానిని సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లాగా నామకరణం చేయాలని సంఘం తరఫున అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిసి కులాల జె.ఎ.సి సంఘం అధ్యక్షులు డా. లంకా వెంకటేశ్వర్లు, ఏపీ బిసి ఓబీసీ ఎంప్లాయిస్ కమిటీ చైర్మన్ ఎస్.వి.ఆర్. విఠల్ కుమార్, లక్కోజు గోపాలచారి, ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా ఏపీ బిసి ఓబీసీ ఎంప్లాయిస్ కమిటీ చైర్మన్ పామర్తి యేసురాజు, ముదుగురు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు తాత్కాలిక సర్పంచ్ సస్పెన్షన్ : హైకోర్టు ఆదేశం

మొదటిపేజి తరువాయి

చెల్లింపు చేసినట్లుగా పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ నవరత్నకుమారిని రాజ్యాంగ విరుద్ధంగా సస్పెండ్ చేశారని 30 రోజులలో సస్పెండ్ ఉపసంహరణ నిమిత్తం పంచాయతీరాజ్ కమిషనర్‌కి అపీల్ చేసుకొనుటకు అవకాశం ఉన్నప్పటికీ 19,7,2025లో చెక్ పవర్ ఇవ్వాల్సిన రోజునే సర్పంచ్ పదవి నుండి సస్పెండ్ చేశారు. జిఓఎం ఎస్ నెంబర్, 19 ప్రకారం తాత్కాలిక సర్పంచిని ఎంపిక చేసుకోమని డిపిఓ ఆదేశాలు ఇవ్వగా ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా తాత్కాలిక సర్పంచిని ఎంపిక చేశారు. ఈ విషయాన్ని పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం తాత్కాలిక సర్పంచి పదవి నుండి సస్పెండ్ చేశారు. కొడాలి అనురాధ ఏకపక్షంగా చట్ట విరుద్ధంగా దురుద్దేశంతో సర్పంచి అధికారాలు ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని వెంటనే సర్పంచ్ పదవి నుండి కె.వి.ఎన్.ఎం. నాయుడు ను సస్పెండ్ చేస్తున్నట్లు న్యాయమూర్తి మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు.గ్రామపంచాయతీ ఖర్చులకు ప్రతి సంవత్సరం కోటి రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. నాలుగు కోట్ల రూపాయలు పంచాయతీ కార్యదర్శులు దుర్వినియోగం చేస్తే ఐదు కోట్ల రూపాయలు సిబ్బంది జీతాలు ఎవరు చెల్లించారు. పంచాయతీ కార్యదర్శులపై నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా దళిత మహిళ సర్పంచి పై సస్పెండ్ చేయించారని తెలిపారు. నాకు న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేస్తానని త్వరలోనే అన్ని ఆధారాలతో మీడియా సమావేశంలో తెలియజేస్తాను అన్నారు.

## ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా చూడాలి : జేసి ధాత్రిరెడ్డి



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా నివాసిత ప్రాంతాల ప్రత్యేక అధికారులు చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు, వరదల పరిస్థితిపై బుధవారం సాయంత్రం మండల, నివాసిత ప్రాంతాల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి అధికంగా ఉందని, రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున రవాణా సౌకర్యం నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. వరద నీరు ఉధృతి ఎక్కువగా ఉన్నకాజ్ వే , కల్వర్టులు, కొండ వాగులు ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, గోదావరి నదిలోని ఈతకు, చేపలు వేటకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నదికి 3వ ప్రమాద హెచ్చరిక జారీ అయితే వేలేరుపాడు మండలంలోని 15 గ్రామాలకు, కుక్కునూరు మండలంలోని 2 గ్రామాలను రవాణా సౌకర్యం నిలిచిపోతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు కూరగాయలు,బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీకి చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. సరుకులను గ్రామంలోని ఒక వ్యక్తికి పంపిణీ చేయమని అప్పగించవద్దని, ప్రతీ ఇంటికీ వెళ్లి వారికి సరుకులు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు.

## ఆలయాల పరిరక్షణకు కృషి చేయాలి

పెనుమంట్ర, మేజర్‌న్యూస్:హిందూ ధర్మాన్ని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయాలను పరిరక్షణకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు, యువ నాయకులు పితాని వెంకట్ అన్నారు. బుధవారం పెనుమంట్ర మండలం మల్లి పూడిలోని శ్రీ మదన గోపాల స్వామి ట్రస్ట్ బోర్డు నూతన పాలకవర్గ అధ్యక్షులు దండు నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మల్లిపూడి శ్రీ మదన గోపాల స్వామి ఆలయానికి ఘన చరిత్ర ఉందని, ఆలయ విశిష్టతను కాపాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలక వర్గం పనిచేయాలని కోరారు. పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ దండు లక్ష్మి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, గుడిమెట్ల సుందర రామిరెడ్డి, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలు ఉచిత సేవలు పొందాలి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి**




ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి స్థానిక శ్రీరామ్ నగర్ 6వ రోడ్డులోని బుధవారం జిల్లా సైనిక వెల్ఫేరు ఆఫీసు నందు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న సైనికులు,మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులకు న్యాయసేవలు అందించాలని ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ "వీర పరివార్ సహాయత యోజన 2025" పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. సైనికులకు ఉచిత సేవలు అందించాలని ఉద్దేశంతో అందుబాటులో ఉన్న ప్రతి న్యాయ సేవాధికార సంస్థల పరిధిలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ లను ప్రారంభిస్తున్నా మని తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఈ క్లినిక్ ప్రారంభించడం జరిగిందని, కావున సైనికులు ,మాజీ సైనికులు,వారి కుటుంబ సభ్యులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.వీరు ప్రతి బుధ, శనివారాలలో అందుబాటులో ఉంటారని,కావున ఎవరికైనా సమస్యలు ఎదురైనా న్యాయ సలహాల అవసరమైన వీరిని సంప్రదించ వచ్చునని లేదా అన్ని పని వేళలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను లేదా 15100 ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

## గోదావరి పరవళ్ళు-పునరావాసానికి పరుగులు

మొదటిపేజి తరువాయి

ప్రాంతాలకు తరలి వెళ్లాలని వరద బాధితులకు సూచించారు. అలాగే జిల్లా ఎస్పీ శివ కిశోర్ రేపాక గొమ్ము గ్రామస్తులతో మాట్లాడి వరద పెరుగుతున్న దృష్ట్యా వస్తు,సామాగ్రి ,పశువులను తరలించి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.వీలిన మండ లాలకు దిగువన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండటంతో బ్యాక్ వాటర్ వలన వరద ప్రవాహం అధికంగా ఉంటోందనేది ప్రభుత్వం గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తోంది.దీంతో జిల్లా అధికారులు ఏజెన్సీలో వరద పరిస్థితిని గంట గంటకు సమీక్షిస్తున్నారు.నిత్యవసర సరుకులు సమకూర్చి వరద బాధితుల పంపిణీకి సిద్ధం చేశారు. ఇప్పటికే పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందుకున్న నిర్వాసితులు తమ తమ గ్రామాలు వదిలి పెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళి పోతున్నారు. ప్రజలు వరదలో చిక్కుకొని ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ఆదేశాలిస్తూ మంచానికే పరిమిత మైన రోగులు, గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారు.ముంపు గ్రామాల చేరువలో లాంచీలు, బోట్లను సిద్ధం చేశారు.భద్రాచలం వద్ద గోదావరి వరద మంగళ వారం ఉదయం 10 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరుకొని వరద అంతకంతకు పెరుగుతూ మధ్యాహ్నం 2 గం టలకు 45.10 అడుగులు చేరుకొంది.సాయంత్రం 5 గంటలు 46 అడుగులకు వరద ఉధృతి చేరింది. రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగులకు గోదావరి వరద చేరుకునే అవకాశం ఉంది. రుద్రం కోట,వేలేరుపాడు రహదారి పై వరద చేరడంతో రాకపోకలు స్తంభించాయి.మరో వైపు ఎద్దు వాగు లోలెవల్ వంతెన గత మూడు రోజులుగా నీట మునిగి 15 గ్రామాలకు రహదారి మార్గం రాకపోకలు నిలిచి పడవ సహాయంతో అవతలకు ఇవతలకు ప్రయాణికులు దాటుతున్నారు.నార్లవరం వద్ద రోడ్డు పైకి వరద చేరింది .జల దిగ్బంధం లో ఉన్న ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పహారా కాస్తున్నారు.గోదావరి అనుబంధ నది శబరినది సైతం ఉధృతంగా ప్రవహిస్తోంది. రేపాకగొమ్ము, తాట్కూరుగొమ్ము గ్రామ పంచాయతీల వరద ముంపు గ్రామాలతో పాటు తిర్లాపురం,నార్లవరం,చిగురు మామిడి తదితర ముంపు గ్రామాల వందల సంఖ్యలో వరద బాధితులు తట్టా బుట్టా సర్దుకొని సురక్షిత ప్రాంతాలకు తరలుతున్నారు.పోలవరం డి ఎస్పీ వెంకటేశ్వర రావు,సి ఐ రమేష్ బాబు, వేలేరుపాడు ఎస్ ఐ నవీన్ కుమార్ ప్రజా రక్షణలో బాగంగా వరద పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## 'మంత్రి ' సొంత నగదుతో రూ.1.30 లక్షలతో కాలువ గట్టు పటిష్టం..

మొదటిపేజి తరువాయి

పాడేరు దగ్గర గండి పడటం వలన గట్టు పూర్తిగా పాడైనదని,గట్టు పటిష్టంగా లేని పక్షంలో నీరు అధికశాతం విడుదల చేయలేమని తెలంగాణ ప్రభుత్వం తెలియజేసింది.నీరు పెంచితే ఈ కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నదని తెలంగాణ అధికారులు చెప్పగా మంత్రివర్యుల తన సొంత నిధులు, సుమారు. రూ. 1.30లక్షలతో యుద్ద ప్రాతిపదికన పనులు ప్రారంభించి పూర్తి చేశారు.డి సి చైర్మన్,అధికారులతో మాట్లాడి వెంటనే ఆ గండిని పటిష్టం చేయవలసిందిగా ఆదేశించడంతో నిన్న,నేడు,ఆర్, బాలకృష్ణ, అధికారులు రేయింబగలు శ్రమించి గండి పటిష్టం చేశారు.గట్టు పటిష్ట పనులు పూర్తికావడంతో అధికంగా సుమారు,800 క్యూసెక్కులసాగునీరు,మొత్తంకకిసి సుమారు,1500 .క్యూసెక్కుల సాగునీరు అందుతుంది.తద్వారా సుమారు ఈ ఆయకట్టుకు రెండు లక్షల దబ్బై ఎకరాలకు సాగు నీరందతుంది ,రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందని తద్వారా రైతుల కళ్ళల్లో ఆనందం, రైతులకు, పంటలు బాగా పండి తద్వారా సుఖ,సంతోషాలతో జీవించడమే నా లక్ష్యం అని మంత్రి తెలిపారు.

## వరద బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

మొదటిపేజి తరువాయి

రేప గొమ్ము గ్రామానికి చెందిన ఆర్ కుటుంబాలను దాచారంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పునరావాసం ఏర్పాటు చేసి వారికి కావ లసిన మంచినీళ్ల కరెంటు ఆహారం వైద్యం అలాగే టార్ బల్లలు నిత్యవసర వస్తువులు ఇలా మొదలైన సౌకర్యాలు అన్నీ కూడా అధికా రులు ఏర్పాటు చేయడం జరిగిందని వరద బాధితులకు ఎటువంటి సహాయం కావాలన్నా జంగారెడ్డిగూడెం ఆర్డీవో కుక్కునూరు తాహ ల్దార్ వెల్లేరుపాడు తాసిల్దార్ వారికీ సమాచారాన్ని తెలియజే యగల రని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి జడ్పీ సీఈఓ శ్రీహరి జంగారెడ్డి గూడెం ఆర్డీవో ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ తిరునాధ బాబు తాసిల్దార్ రమేష్‌బాబు ఎంపీడీవో నరసింహారావు ఏఈ వీరస్వామి పంచాయతీ కార్యదర్శులు రమేష్ శ్రీరామచంద్రమూర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ నిట్‌లో బీటెక్ విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలన





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్)లో బీటెక్ ప్రథమ సంవంత్సరం విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.ఈ విద్యాసంస్థలో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండగా,ఆయా కోర్సుల్లో మొత్తం 484 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 శాతం సీట్లును రాష్ట్ర విద్యార్థులతోను, మిగిలిన సీట్లును ఇతర రాష్ట్రాల విద్యార్థులతోను జోసా, సి-సాబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇటీవల 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి జోసా నిర్వహించిన కౌన్సెలింగ్‌లో అన్ని సీట్లుకు కేటాయింపులు పూర్తయ్యాయి. ప్రస్తుతం సీటు అలాట్మెంట్ పొందిన విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతోకలిసి ప్రాంగణానికి తరలివసున్నారు. రవీంద్ర కళా భారతిలో ఏర్పాటు చేసిన ధ్రువపత్రాల పరిశీలన కేంద్రంలో విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవటంతో పాటు ఫీజులు చెల్లించి కోర్సుల్లో చేరుతున్నారు. ఈ ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం ఈ నెల 23 వరకు కొనసాగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వస్తున్న విద్యార్థులకు అడ్మిషన్ల విషయంలోఎటువంటి ఇబ్బందులు ,లోటుపాట్లు తలెత్తకుండా, గందరగోళానికి గురికాకుండా ఏపీ నిట్ డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు వారి కుటుంబసభ్యులతో కలిసిప్రాంగణానికి తరలివస్తుండం తో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. మొదటి రోజు మొత్తం 86 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఆడ్మిషన్లు పొందిన (మొదటి ముగ్గురు విద్యార్థులకు) ఆమ్లాన్ , వెంకట సాయి తేజ, తేజశ్విని లకు అడ్మిషన్ల లెటర్‌ను డీన్‌లు డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ కే.హిమ బిందు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల అధికారి డాక్టర్ జే. కృష్ణమూర్తి, అసోసియేట్ డీన్లు డాక్టర్ ఆర్.సునీల్ కుమార్, డాక్టర్ కృష్ణ చైతన్య, పలువురు ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు స్టీలు గ్లాసులు పంపిణీ



**మండవల్లి/కైకలూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ నిర్మూలన భాగంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ మండవల్లి శాఖ ఆధ్వర్యంలో మండవల్లిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు గుడివాడ గణేష్ మాట్లాడుతూ సమాజ హితమే మానవత అభిమతం అని తెలిపారు.ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి హాని కలగడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని, ఇవి జంతువులకు హానికరంగా ఉంటాయని,అంతేకాకుండా ప్లాస్టిక్ కాల్చడం వలన వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు.

అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్లాస్టిక్ గ్లాసులకు బదులు స్టీల్ గ్లాసులు వాడేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.మంచినీళ్లు,టీ తాగేందుకు ప్రత్యేకమైన గ్లాసులు అందించినట్లు తెలిపారు ప్లాస్టిక్ నిర్మూలించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ డా.సుధాబత్తుల విజయ్ కుమార్, ముళ్ళపూడి సత్తిబాబు, బొల్లంపల్లి కృష్ణారావు, కూనపురెడ్డి కోటేశ్వరరావు, పరిసే కిన్నె బాబు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఈనెల 28వ తేదీన ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్వర్ణ వారి గూడెం పంచాయతీ నిర్వాసిత గ్రామమైన కన్నాయి గుట్టలో సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ మహా సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోడియం వెంకటేశ్వరరావు, మిర్యాల లక్ష్మణరావు, మిర్యాల నాగరాజు, ఏఎస్ఎఫ్ నాయకురాలు కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యాంధ్రప్రదేశ్‌గా మారుతున్న రాష్ట్రం

### వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కర్ర జయ సరిత ఆరోపణలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మద్యం విక్రయాలు పెంచడం ద్వారా ఆదాయం పెంచుకోవడమే ప్రభుత్వ లక్ష్య మా అని హైకోర్టు న్యాయవాది, రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్ర జయ సరిత ఎద్దేవా చేశారు, ఆమె మాట్లాడుతూ నానాటికి మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం మహిళలకు చేసింది ఏమీ లేదని ఉచిత బస్సు వల్ల ఒరిగేదేమీ లేదని,గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మద్యం షాపుల్లో 33 శాతం తగ్గించడమే కాకుండా వాటికి అనుబంధంగా ఉన్న పరిమిట్ రూములు కూడా రద్దు చేయడం జరిగిందని, అన్నారు, అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఊరూరా ఏర్పాటైన దాదాపు 43 వేల బెల్ట్ షాపులు కూడా పూర్తిగా రద్దు చేయడం జరిగింది. దీని వల్ల మద్యం వినియోగం తగ్గడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరిగింది. కానీ ఇప్పుడు కుటమీ ప్రభుత్వంలో అందుకు పూర్తిగా భిన్నంగా జరుగుతుంది, ప్రభుత్వమే స్వయంగా మద్య విక్రయాలు ప్రోత్సహిస్తుంది. ప్రజలు ఎంత ఎక్కువగా తగితే అంత ఎక్కువ ఆదాయం వస్తుందన్నట్టుగా ఈ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది నిజం కాదా అని అన్నారు, అలాగే రాష్ట్రంలో విచ్చల విడిగా పేకాట క్లబ్ లను ముసుగులో అనధికారంగా నడుపుతున్నారని, పోలీసు ఉన్నతాధికారులు వీటిపై కన్నెత్తి చూడడం లేదని ,అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కాదని అన్నారు, అనేక కుటుంబాలు మగవారు మద్యానికి బానిసై చిన్నాభిన్నం అవుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, మద్యం షాపుల ప్రక్కనే పర్మిట్ రూములకు ప్రభుత్వమే అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సబాబు అని ఆమె అన్నారు.

## పాలకొల్లులో గీత కులాల బార్ నోటిఫికేషన్ విడుదల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ప్రారంభం అయ్యే నూతన బార్ పాలసీ మూడు సంవత్సరాలు ( 2025 -2028)కి సంబంధించి పాలకొల్లు పట్టణానికి గీత కులాల రిజర్వ్ కేటగిరీ (గౌడ) బార్‌కి గాను నోటిఫికేషన్ బుధవారం వెలువడిందని, ఎక్సైజ్ సీఐ తెలిపారు, ఆగస్టు 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు అని ఒక్కొక్క అప్లికేషన్ నకు రూ 500000 (దరఖాస్తు రుసుము) 10000 ( అప్లికేషన్ ప్రాసెసి ంగ్ రుసుముగా) నిర్ణయించడ జరిగిందని సీఐ తెలిపారు,డ్రాలో బార్ దక్కించుకున్న వారికి గీత కులాల రిజర్వు కేటగిరీ బార్‌కి సగం లైసెన్సు ఫీజు రాయితీ ఇచ్చి రూ 2750000/- సంవత్సర రుసుముగా ప్రభుత్వం నిర్ణయించినది అని పాలకొల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు,ఈ పాలసీ లో బార్ ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు టైమింగ్ నిర్ణయించ బడింది.బార్ లైసెన్సు ఫీజు ఆరు వాయిదాలలో చెల్లించ వచ్చు.మిగిలిన వివరాలు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్‌లో తెలుసు కోవాలని చెప్పారు,

## మాజీ మంత్రి తానేటి వనిత మామ మృతికి పలువురి సంతాపం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి తానేటి వనిత మామయ్య తానేటి బాబురావు బుధవారం మృతి చెందారు,గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు,వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వారిలో వైయస్సార్ సిపి రాష్ట్ర అంగన్వాడి ఉపాధ్యక్షురాలు మద్ద చంద్రకళ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పాలకొల్లు వైఎస్ ఆర్సిపి పార్టీ పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు చెన్ను విజయ్, పాలపర్తి కృపనాథ్, ఉంద్రాజవరపు రవి, పాలపర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాలమర్రు సొసైటీ చైర్మన్‌గా ఉద్దరాజు,మెంబర్లు ప్రమాణస్వీకారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో వాలమర్రు కోపరేటివ్ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఉద్దరాజు రామకృష్ణంరాజు, నెంబర్లుగా కొత్తలంక లక్ష్మీనారాయణ, పూతి నీ డి చింతారావులు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, మండల టిడిపి అధ్యక్షులు పాముల రజనీకుమార్, ఏఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, బిజెపి నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ గతంలో పరపతి సంఘాలు వ్యవసాయ రుణాలు చాలా తక్కువ సంఖ్యలో ఇచ్చేవారని, ప్రస్తుతం ఎకరానికి 10లక్షలు ఇవ్వడం చాలా ఆనందదాయకం అన్నారు, ప్రతి రైతు పరపతి సంఘాలని ఉపయోగించుకునే మంచి అభివృద్ధి పదంలో నడవాలని అన్నారు, కూటమి నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు ధాన్యాభిక్షేపం చేశారు, ఈ కార్యక్రమాలు ఇంకా మండల తహసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, కామిశెట్టి అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గ్రామ వాస్తవ్యులు ఆలపాటి సూర్యనారాయణ కుమారుడు ఆలపాటి అశోక్ సందీప్ కుమార్ కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు నల్లజర్ల రోడ్డులో నాలుగు రోజుల క్రితం పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు.కనుక ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికితే నల్లజర్ల పోలీసుల సెల్‌ఫోన్ **8247081621** నెంబర్‌కి తెలియజేయ వలసిందిగా మనవి.

# 30న సంచార జాతుల స్వతంత్ర దినోత్సవ వేడుక

**వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న**



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఈనెల 30న సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని సంచార జాతుల నాయకులకు ఆసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న పిలుపునిచ్చారు. ఈనెల 31వ తేదీన భారతదేశ విముక్తి సంచారజాతుల 73వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దినోత్సవ వేడుకలను నిర్వహించాలని అన్నారు. బుధవారం నరసాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న 500 రాజ్యాల దగ్గర సైనికులుగా, గూడాచారులుగా, వారికి వైద్యం చేస్తూ, వారికి సహాయకులుగా ఉంటూ, హిందూ సంస్కృతిని సాంప్రదాయాన్ని గడపగడపకు కళారూపాల ద్వారా తీసుకెళ్తున్న సందర్భంలో, బ్రిటిష్ సామ్రాజ్య వాదులు వీరిని అనగదొక్కలన్న ఉద్దేశంతో కుట్రపూరితంగా, 1871 క్రిమినల్ ట్రైబ్స్ యాక్టు తీసుకొచ్చి సుమారు 100 సంవత్సరాల పాటు పుట్టిన పిల్లవాడు మొదలు వేసుకొని చనిపోయే ముసలివాడు వరకు ప్రతి తెగలకు చెందిన వ్యక్తిని నేరస్తుడిగా చిత్రీకరిస్తూ హతమార్చారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 1949 సంవత్సరంలో భారత ప్రభుత్వం శ్రీ అనంతశయన అయ్యంగార్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి భారతదేశ వ్యాప్తంగా అధ్యయనం చేసి 1952 ఆగస్టు 31 వ తారీఖున భారతదేశవ్యాప్తంగా నేరస్తులుగా ఉన్న సంచార జాతుల వారిని విముక్తిజాతులుగా గుర్తిస్తూచట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఆఅంశాన్ని పురస్కరించుకుని, సంచారజాతులు సంఘం ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆ సందర్భంలో ఈనెల 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లారాజధానిలో జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఈ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

**కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైసిపి కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు ఆదేశాలతో బుధవారం మండలంలోని వేములదీవి ఈస్ట్ పంచాయతీలో గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల పార్టీ అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సభలో ఎంపీపీ మైలబత్తుల సోనీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. వైసీపీ పాలనలో పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపడితే ఈ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షునిగా కొల్లు రాంబాబు, ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ,పంచాయతీ ప్రెసిడెంట్ తిరుమణి శ్రీను,ఎంపీటీసీ సంఘాన్ని రాంబాబు,తిరుమణి రామకృష్ణంరాజు, కడల రాంబాబు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్, మండలయూత్ ప్రెసిడెంట్ కవూరు సురేష్, దొండపాటి వెంకట్, పులపర్తి ప్రతాప్, ఓడుగు సత్యనారాయణ,సంగం మోహన్ రావు,యూత్ ప్రెసిడెంట్ జల్లా నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భవనాన్ని ప్రారంభించండి - సేవలు కొనసాగించండి







**భవనాలు పూర్తయినా పాత కార్యాలయంలోనే విధులు**

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలు ప్రారంభించి వాటిలో సేవలు కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ లను సచివాలయాలుగా మార్చి ప్రభుత్వ శాఖలన్నీ సచివాలయ పరిధిలోకి తీసుకువచ్చి ప్రజలకు ఒకే చోట సేవలు పొందేలా చేశారు. ఈ సేవలన్నీ ఒక చోట పొందాలంటే అధికారులకు ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయాలభవనాలు సరిపోవని రూ. 40లక్షలతో నూతన సచివాలయ భవనాలు నిర్మాణాలు చేపట్టారు. మండలంలో 11సచివాలయాలు ఉండగా దానిలో కామయ్యపాలెం పి.అంకంపాలెం అంకన్న గూడెం సచివాలయాలు భవనాలు నిర్మాణం పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన భవనాల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయి. అయితే దానిలో దర్భ గూడెం సచివాలయాన్ని గతంలోనే ప్రారంభించి సేవలందిస్తున్నారు. కామయ్యపాలెం, పి. అంకంపాలెం,అంకన్నగూడెం సచివాలయ భవనాలు నిర్మాణం పూర్తి చేయగా ప్రారంభోత్సవం చేయకపోవడంతోసేవలు కొనసాగించలేకపోతున్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ భవనాలు శిధిలవస్థలో ఉండగా అన్ని శాఖల అధికారులు ఒకే చోట విధులు నిర్వహించడం భారంగా తయారయ్యింది. నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలను ప్రారంభించాలని సేవలను కొనసాగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పి.అంకంపాలెం సర్పంచ్ బుద్ధ జగ్గారావు మాట్లాడుతూ తమ గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం పూర్తి అయిందని భవనాన్ని ప్రారంభించాలని స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సచివాలయ భవనాలను పరిశీలించి ప్రారంభిస్తే సేవలు కొనసాగిస్తామని అన్నారు. ఒక గదిలో అన్ని శాఖల అధికారులు విధులు నిర్వహించడం, సంబంధిత శాఖ పత్రాలను భద్రపరచడం, గ్రామపంచాయతీ సమావేశాలకు ఇబ్బంది కలగడం, కార్యాలయానికి సంబంధించిన మెటీరియల్ భద్రపరచడం ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చొరవ తీసుకుని నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలను ప్రారంభించి మిగిలిన భవనాలను కూడా నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన భవనంలో పరిపాలన విధి నిర్వహణ సులభంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



**మొగల్తూరు,నర్సాపురం,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అందజేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మొత్తం రూ. 6,49,669 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైలా వసంతరావు, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, బందెల రవీంద్ర వివిధ గ్రామాల జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఇరగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వాకా ప్రసాద్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో సిబ్బంది హాజరు మరియు పనితీరు పరిశీలించారు. ఓ.పి, ఐ.పి, సేవలు, ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు, ల్యాబ్ పనితీరు, ఎన్.డి.డి, హెచ్.ఐ.పి తదితర వైద్య సేవలు పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్.పి.ఎల్, ఆన్లైన్, ఆర్.సి.హెచ్ సేవలు గర్భిణీ మరియు శిశు జననాలు, ఎన్.సి.డి, సి.డి 3.0సర్వే పనితీరు 104,108వాహన సేవలు, టీ.బి 100రోజుల టీబి ముక్తి భారత్, సీజనల్ డిసీజెస్ స్వర్ణంధ్ర -2047 సాధనకు వెబ్ పోర్టల్, మొదలగు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరు పరిశీలించారు. ఆరోగ్య కేంద్ర రికార్డులు పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఆరోగ్య కేంద్రం పరిసరాల శుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సి.హెచ్.ఓ రమేష్ రెడ్డి, డి.ఇ.ఓ శేఖర్, పి.హెచ్.సి.వైద్యధికారి డా. వై. మౌనిక, సి.హెచ్.ఓ షేక్ ఖాన్ సాహెబ్, పి.హెచ్.ఎన్.రాణి, సూపెర్వైజర్స్ మూర్తి, మంగతయారు, పి.హెచ్.సి స్టాఫ్ నర్స్ మహ్మద్.హాజీ మునిషా బేగం, ఎల్.టీ.ప్రసాదరావు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు తొలగింపుపై ఎంపీడీవోకు వినతి పత్రం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో దివ్యాంగుల పెన్షన్లు తొలగించటం అన్యాయమని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులు ఎంపీడీవో వీరభద్ర రావు కు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎంపీడీవోను కలిసి ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ తోనే జీవనం కొనసాగిస్తున్నామని, ఇటీవల నిర్వహించిన సదరం రి వెరిఫికేషన్‌లో తమకు ఉన్న వికలాంగత్వాన్ని తగ్గించారని, దీనితో పెన్షన్ రద్దుచేస్తూ నోటీసులు ఇచ్చారని వాపోయారు. గతంలో డాక్టర్ల టీం పరిశీలించిన అనంతరం వికలాంగులత్వాన్ని నిర్ధారించారని, ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రివెరిఫికేషన్‌లో సింగల్ డాక్టర్ తమ వికలాంగత్వాన్ని తగ్గించారన్నారు. యధావిధిగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎంపీడీవోను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అభ్యర్ధనలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ య ర్రం శెట్టి బాబులు, గంది శ్రీనివాస్ వివిధ గ్రామాలకు చెందినవారు పాల్గొన్నారు.

# దోమలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

డాక్టర్ హేమలత



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: దోమలను నిర్మూలించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కామయ్యపాలెం పి హెచ్ సి వైద్యాధికారిణి డా.హేమలత పేర్కొన్నారు. బుధవారం పి.అంకంపాలెం గ్రామ సచివాలయంలో 104 వాహనం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దోమలు కుట్టడం వలన భయంకరమైన డెంగ్యూ మలేరియా వ్యాధులు సంభవిస్తాయని పేర్కొన్నారు. దోమల నివారించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ఇంటి లోపలికి దోమలు రాకుండా జాలీలు బిగించడం నీటి తొట్టెలను వారం రోజులకు ఒకసారి శుభ్రం చేయడం తాగి వదిలేసిన కొబ్బరిబొండాలు పాత టైర్లు ఖాళీ డబ్బాలు పనికిరాని వస్తువులు లేకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే ఇంటి లోపల ఎయిర్ కూలర్లు ఫ్లవర్ వాజులలో పూల కుండీలలో నీటిని తరచూ మార్చడం నీటి నిల్వ లేకుండా చూసుకోవడం చేయాలని సూచించారు. అలాగే ఫ్రిడ్జ్ వెనక ఉన్న తొట్టిలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. తమ సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ గ్రామంలోని ప్రజలందరికీ దోమల నివారణ పై వాటి వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మలాథిన్ స్ప్రేయింగ్ చేయడం వలన దోమలను నిర్మూలించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా దోమల నివారణను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు బారిన పడతారని ప్రతి ఒక్కరు కాసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. జ్వరం ఇతర వ్యాధులు వస్తే తక్షణమే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. టి సరోజ, హెచ్ వి. ఎం జోగమ్మ, సర్పంచ్. బుద్ధ జగ్గారావు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం చేరుకున్న యోగ సాధకులు,గురువులు

**పర్యవేక్షిస్తున్న ఆరా ఫౌండేషన్ యోగసాధకులు, సరస్వతి విద్యాలయ సిబ్బంది**



పెంటపాడు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ వారి ఆధ్వర్యంలో నేటి నుండి జరుగు రాష్ట్ర యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలకు యోగ సాధకులు పెద్ద సంఖ్యలో పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామం చేరుకున్నారు. గత రాత్రికి 470 మంది యోగ సాధకులు, 70 మంది యోగ న్యాయ నిర్నేతలు ప్రత్తిపాడులో గల సరస్వతి విద్యాలయ ఎడ్యుకేషన్ సొసైటీ కి చేరుకున్నారు. అతిథులందరికీ ఆరా ఫౌండేషన్ అధ్యక్షులు జాతీయ యోగా శిక్షకులు కరిబండి రామకృష్ణ, ఆరా ఫౌండేషన్ యోగా బృందం వారు ఘన స్వాగతం పలికినారు. యోగసాధకులు అందరికీ కావలసిన ఏర్పాట్లను వసతి భోజనాలను వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లను విద్యాసంస్థ వారు ఆరా ఫౌండేషన్ వారు పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆరా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ కమిటీ అపర్ణ ప్రసాద్, బోగవెల్లి రాజా, లయన్ ఎల్ ఐ సి మూర్తి, లక్ష్మీనారాయణ, బాలగోపాల రామాంజనేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, సున్న రాంబాబు, సున్న నాగేశ్వరరావు, సూరిబాబు యోగా బృందం అంతా కూడా పాల్గొన్నారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న జనసేన నేత పోలిశెట్టి



మొగల్తూరు,మేజర్‌న్యూస్ :మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామం అందే వారి మెరకలో వేంచేసియున్న శ్రీకృష్ణ పరమాత్మని ఆలయం వద్ద కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమమునకు రాయల్ క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ పేరుపాలెం సౌత్ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అందే జగదీష్ పిలుపుమేరకు పోలిశెట్టి గణేశ్వరరావు,అందే వెంకట కృష్ణ వెళ్లి పేరుపాలెం సౌత్ గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ తిరుమల ప్రకాష్‌తో కలిసి శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకున్నారు.సంరక్షకులు అందే కృష్ణాజీకి అందే సత్యనారాయణ దంపతులకు చిరు సత్కారం చేసి అన్న సంతర్పణలో పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు లేసు మహిళల సహకారం







నరసాపురం, మేజర్‌న్యూస్ : పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు లేస్ అల్లిక మహిళలు రూ లక్ష 50వేలు విరాళాన్ని అందజేశారు. బుధవారంనరసాపురం మొగల్తూరు రోడ్ లో ఉన్న కూనపరెడ్డి కల్యాణ మండపం లో మహిళలకు ఆన్లైన్ వేధింపులు మహిళా హక్కుల గురించి అవగాహనా కార్యక్రమం పోలీస్ డిపార్ట్మెంట్ వారితో కలిసి అసోసియేషన్ అఫ్ లేస్ ఆర్టిసన్స్, షేడ్ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు షేడ్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పిడి సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. సభలోవిప్ నాయకర్ మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని, సెల్ ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు. ఇతర దేశాలలో ఉంటున్న మోసగాళ్లు సెల్ఫోన్ ఉపయోగించి అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని అప్రమత్తత అవసరమన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేయబోతున్న సీసీ కెమెరాలకు రూ లక్ష 50వేలు సహకారమందించిన లేసు అల్లిక మహిళలను, షేడ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి సుధీర్ కుమార్ ను ఆయన అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరి కొంతమంది సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా విప్ నాయకర్ కు చెక్కును అందించారు.మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి , లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు,నరసాపురం టౌన్ సిఐ యాదగిరి , రురల్ సి ఐదుర్గ ప్రసాద్ షేడ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధీర్ కుమార్ మహిళా యస్ఐలు జయలక్ష్మి పై నాగలక్ష్మి మహిళా హక్కులపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైలా వసంతరావు, జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, బందెల రవీంద్ర, దుండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కనకాయలంకలో కనిపించని కాజ్ వే



యలమంచిలి,మేజర్‌న్యూస్ : వశిష్ట గోదావరి నదికి వరద నీటి మట్టం పెరగడంతో బుధ వారం కనకాయాలంక కాజ్ వే పూర్తిగా నీట మునిగడంతో కాజ్ వే కనిపించలేదు. దీంతో ప్రయాణికులకు పడవ ప్రయాణం తప్పలేదు. కనకాయలంక గ్రామం నుంచి అటువైపు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చాకలి పాలెం వైపు వెళ్లేందుకు ప్రజలంతా నాటు పడవలనే ఆశ్రయించారు.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతం పరిశీలన



నరసాపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలోని చిన మామిడిపల్లి ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రాంతాన్ని బుధవారం అధికారులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతులు ఇచ్చింది. ఈనేపథ్యంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ,ఎంపీడీవో వీరభద్రరావు, రైల్వే, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ తదితర శాఖలకు చెందిన అధికారులు పరిశీలించారు.

## సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి

**25న విజయవాడలో ధర్నా,పోస్టర్ ఆవిష్కరణ**



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ వారు బుధవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మెమో 57 ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, దేశంలోని 16 రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయగా మన రాష్ట్రం మెమో 57 ను అమలు చేస్తామని అంటూనే, అమలు చేయక, గత ఐదు.సంవత్సరాలుగా కాలయాపన చేయుచు, తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి చేస్తున్నదన్నారు. ఇందుకు నిరసనగా ఈనెల 25న విజయవాడలోని అలంకార్ సెంటర్ నందుగల ధర్నాచౌక్ వద్ద, మహా ధర్నా నిర్వహించుటకు సన్నాహక సూచికగా ఈ పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు. డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ నాయకులు, యూటీఎఫ్ నాయకులు, వివిధ సంఘాల బాధ్యులు హాజరై తమ మద్దతు తెలియజేశారు.

## ప్రపంచ శాంతి కోరుతూ శాంతి ర్యాలీ



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ శాంతి కోరుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జి.వి. మాల్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు సాగింది. పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదం శ్రీనివాస్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ప్రపంచ శాంతి కోరుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న ఈ ర్యాలీ కార్యక్రమం చాలా అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షులు జనపనేని రాజేంద్ర కుమార్, కార్యదర్శి మిరియాల కిశోర్, కోశాధికారి ఎర్ర ఆంజనేయులు, గట్టిం సింధు, జంగా రామ్ రాయ్, యెగ్గిన శరత్ బాబు, చేకూరి బంగార్రాజు, బురిడి సతీష్, ఎల్ ఐ సి పాండురంగ రావు, బి హరి కుమార్, కర్రీ రాజరావు, జె రామకృష్ణ, సాయి మోహన్,కె కృష్ణ కాంత్, పికుమార స్వామి, బి. అరుణ పాల్గొన్నారు.

# పెనుగొండ ఎస్వికెపి కళాశాలలో ఈ నెల 30న జాతీయ సదస్సు



పెనుగొండ,మేజర్‌న్యూస్: కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మునిపల్లె రాజు గారి శతజయంతి సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఎస్వికెపి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో ఈ నెల 30 వ తేదీన జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీతో కలసి కళాళాల ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సుని డా. రాజు అన్నారు. ఈ జాతీయ సదస్సు వివరాలతో కూడిన కరపత్రాన్ని ( బ్రోచర్ ) ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.వి.వి. అప్పారావు, సదస్సు డైరెక్టర్ డా. రంకిరెడ్డి రామమోహనరావు, సదస్సు కన్వీనర్ డా. కె.వి.యన్.డి. వరప్రసాద్ , కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు షేక్ ఆదంషా, కె.సురేష్ బాబు,కె.,వి. సుబ్బారావులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు జాతీయ సదస్సుకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఎస్వికెపి అండ్ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో జరగనున్న ఈసదస్సులో పలువురు ప్రముఖులు, పరిశోధకులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పిస్తారన్నారు. న్యూఢిల్లీ నుంచి సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె .శ్రీనివాసరావు , సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ ఆచార్య సి. మృణాళిని హైదరాబాదు నుంచి వాడ్రేవు చిన వీరభద్రుడు ఐఎస్, డాక్టర్ మునిపల్లె ఉషాదేవి వస్తున్నారని, అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ప్రముఖ విమర్శకులు, డాక్టర్ రంకిరెడ్డి రామ మోహన రావు, డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ బిహెచ్. వి.రమాదేవి,డాక్టర్ కెవీఎన్‌డి వరప్రసాద్ పాల్గొంటున్నారని తెలిపారు.ప్రముఖ కథ, నవల, కవిత్వ, వ్యాస రచయిత అయిన మునిపల్లె రాజు సాహిత్యంపై జరుగుతున్న ఈ జాతీయ సదస్సుకు తెలుగు సాహిత్యంపై ఆసక్తి కలిగిన వారందరినీ ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు.

# సహకార సంఘాలలో ఎరువుల అమ్మకాలు పరిశీలించిన ఏఒ భవాని



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి పలు గ్రామాల్లో నరసింగపాలెం,కృష్ణవరం,అడవినెక్కలం, ఈదర గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల లో (పిఎసిఎస్) బుధవారం ఎరువుల అమ్మకాలను రికార్డుల నిర్వహణను మండల వ్యవసాయాధికారి జె భవాని పరిశీలించారు.ఈ ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిమాట్లాడుతూఎరువుల అమ్మకాలు గురించి సహకార సంఘాల కార్యదర్శులకు పలు సూచనలు చేస్తూ, రైతులం దరికీ బయో మెట్రిక్ విధానంలోనే ఎరువులను విక్రయించాలని, యూరియా అమ్మకం లో ఆగిరిపల్లి మండలములో రైతులకు మొదటి ప్రాధాన్యము గా విక్రయించాలని తెలిపారు. యూరియా అమ్మకాలు జరిపేటప్పుడు యూరియాతో ఎటువంటి ఉత్పత్తులను ముడిపెట్టి అమ్మరాదని,రైతులందరూ తాము కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు పొందాలని అన్నారు. యూరియాను రైతులకు విస్తీర్ణము బట్టి అమ్మకాలు జరపాలని,సహకార సంఘాల కార్యదర్శులకు దిశా నిర్దేశము చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘముల కార్యదర్శులు గ్రామ వ్యవసాయ సహాయకులు బి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాల రక్షణకు సస్యరక్షణ చర్యలు



**ఇరగవరం మేజర్‌న్యూస్ :**నీట మునిగిన వరి పొలాలను రక్షించుకోవడానికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. మల్లిఖార్జునరావు చెప్పారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షలకు ఇరగవరం మండలంలో పలు గ్రామాల్లో వరి పొలాలు నీటమునిగిన విషయం తెలిసిందే. వీటిని పరిశీలించడానికి బుధవారం మార్టేరు వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల బృందం ఇరగవరం, కావలిపురం, అర్జునుడిపాలెం గ్రామాల్లో పర్యటించింది.నీట మునిగిన పొలాలను జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.వర్షభావంతో నీట మునిగిన వరి దుబ్బులు కుళ్ళిపోయే ప్రమాదం ఉన్నందున చేలలో ఎక్కువరోజులు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎకరాకు 20కిలోల యూరియా, 10నుండి 15కిలోల పొటాష్ చల్లాలని చెప్పారు. దీనివల్ల నిద్రావస్థలో ఉన్న పిలకలు జీవం పోసుకోనే అవకాశం ఉంటుందన్నారు.ఎక్కువ నీటినిల్వ ఉన్న వరి దుబ్బులు కుళ్లకుండా ఉండాలంటే ఒక లీటర్ నీటికి ఒక గ్రాము కార్బడాజిమ్ లేదా2 గ్రాముల మాంకోజాబ్ మరియు కార్బడాజిమ్ కలిపి దుబ్బు తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి వై.రాఘవేంద్రరావు,రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# వలస వచ్చిన పిల్లలు మాముడూరు ఎం. పి. పి మోడల్ స్కూల్‌లో చేరిక



పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :మండలంలోని మాముడూరు గొస్తనీ నది పక్కన రొయ్యల పరిశ్రమలో పని కోసం పశ్చిమ బెంగాల్ నుండి వలస వచ్చిన కుటుంబాలలోని బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని బుధవారం స్థానిక మాముడూరు ఎం.పి.పి. మోడల్ స్కూల్‌లో చేర్చారు. చాలా కాలంగా అవగాహన లేక, బడి ముఖం చూడకుండా వీధుల్లో ఆడుకుంటున్న వెస్ట్ బెంగాల్ కార్మికుల పిల్లలను స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు గుర్తించారు.ఈ మేరకు ఎం.ఈ.ఓ. యు.నాగేశ్వరరావు ప్రోత్సాహంతో పిల్లల తల్లిదండ్రులకు విద్య అవసరం వివరించి పాఠశాల హెచ్.ఎం.డి. నరసింహారవు, డి.ఎన్.వి. సత్యనారాయణ తదితరులు బుధవారం పాఠశాల లో ప్రవేశం కల్పించారు.

# శబరిమల అయ్యప్పస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి,మేజర్‌న్యూస్:** కేరళ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శబరిమల శ్రీఅయ్యప్పస్వామి వారిని బుధవారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకున్నారు.పంబ నుంచి సన్నిధానం వరకు ఘాట్ రోడ్లో నడకదారిన ప్రయాణించి, శ్రీఅయ్యప్ప స్వామి వారిని సాంప్రదాయ వస్త్ర ధారణలో అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

# ఇల్లింద్ర పర్రు,మల్లిపూడి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల పరిశీలన



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** సోమరాజు ఇల్లింద్ర పర్రు, మల్లిపూడి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఉండి శాస్త్రవేత్తలు, మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలతో స్థానిక మండల వ్యవసాయ అధికారిణి బి.దేవి స్వరూప ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నంసంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎంటీయూ 13 18 రకాన్ని రైతులు సాగు చేశారని అయితే ఈ యొక్క ముంపుకు గురైనటువంటి వరి పొలాలలో నీరు మురుగు కాలువల ద్వారా బయటకు పంపాలని అన్నారు.మురుగునీరు పూర్తిగా బయటికి వెళ్లిన వెంటనే బూస్టర్ డోస్ గా ఎకరానికి 20 కేజీలు యూరియాని, 10 కేజీలు పొటాష్ ఎరువులు వేయాలని తెలిపారు.

అలాగే సస్యరక్షణ చర్యల్లో భాగంగా ఎక్సాకోనజోల్ 2 ఎం.ఎల్ఒ.క లీటర్ నీటికి లేదా ప్రాఫి కొనజోల్ 1 ఎం.ఎల్. ఒక లీటరు నీటికి కలిపి ఏదో ఒక దానిని పైపాటిగా పిచికారి చేయాలని కోరారు.పైరు ఎదుగుదలను బట్టి వారం రోజుల తర్వాత జింకు సల్ఫేట్ ను 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బృందసభ్యులు ఎ.ఆనందకుమార్, ఎన్.శ్రీనివాస్,వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఓ సత్యనారాయణ, వి.ఎ.ఎ.లు లహరి, కార్తీక్, రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి ఇన్చార్జ్ మేకల



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు పురస్కరించుకుని అభిమానులు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మేకల సతీష్ అన్నారు.మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని చిట్టవరం గ్రామంలో సగరపేట చిరు పవన్ చరణ్ యూత్ ఇబ్బా మోహన్, జూట్రూ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నరసాపురం సాయి అప్పన డెంటల్ హోమ్ వారిచే ఉచిత దంత పరీక్షలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.

మెగాస్టార్ చిరంజీవి మహోన్నత వ్యక్తిని 70 సంవత్సరాల వయసులో కూడా ఆయన యువ హీరోలకు పోటీ ఇచ్చేలా తన సినిమాలు ఇంకా కొనసాగిస్తున్నారు అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు.శిబిరంలో డాక్టర్ కృష్ణ చైతన్య 96మందికి దంత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

అనంతరం చిరు పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకు పంచారు.ఈ కార్యక్రమంలో నాయకులు నడిపూడి పెద్దిరాజు, కొప్పర్తి వెంకట్, పెరుమాళ్ళ స్వామి, ఇబ్బ ఆదినారాయణ అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, చెన్నంచెట్టి నాగు, జూట్రూ రామకృష్ణ, కొప్పిరెడ్డి హరిబాబు, గ్రంధి శ్రీను, పైడికొండల కృష్ణ, జడ్డు సత్తిబాబు, కర్రా సూరిబాబు, కేసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు నాయకత్వ స్థానంతో పెరగనున్న బాధ్యతలు







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విద్యార్థినిలకు నాయకత్వ స్థానంతో బాధ్యత ఏర్పడుతుందని, విలువలను కాపాడుకుంటూ తోటివారితో సమైక్యంగా మెలగుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించేందు కు ప్రయత్నించాలని ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచుర్యులు డా.గిరిబాబు సూచించారు. స్థానిక సెయింట్ థెరిస్సా స్వయంప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన విద్యార్థినీ సంఘ ప్రతినిధుల నాయకత్వ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డాక్టర్. గిరిబాబు మాట్లాడుతూ జట్టు నాయకులు ఎంతో ఉత్సాహంగా జట్టు సభ్యులు అందరితో కలసి మెలసి పనిచేయాలన్నారు. కృషి పట్టుదలతో పాటుగా కష్టపడే మనస్తత్వం ఉన్నవారు. విజయాలను సాధిస్తారన్నారు. కష్టపడే మనస్తత్వమే విజయానికి సోపానం అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థి నాయకుల అధ్యక్షురాలు కుమారి జ్ఞాని జైన్ నూతన విద్యార్థిని కార్యవర్గ ప్రతినిధులతో నాయకత్వం లోనికి అడుగు పెట్టిన నాటి నుండి తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తామని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ మదర్ ఎర్నె స్టైన్ ఫెర్నాండేజ్ మాట్లాడుతూ నాయకత్వం అనేది విద్యార్థులలోని వాస్తవిక సామర్థ్యాన్ని వెలికి తీస్తుం దని,నాయకులు తమ కార్యవర్గ సభ్యులు అందరితో నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించాలన్నారు. కళాశాల ప్రధానాచుర్యులు డాక్టర్ సిస్టర్ మెర్సీ ఎన్నికైన విద్యార్థిని ప్రతినిధులకు వ్యూహాత్మక ప్రణాళికలతో,సమస్యపరిష్కారం చేస్తూ, బాధ్యతాయుతంగా జవాబుదా రీతనంతో పని చేయాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి డా. గిరిబాబును కళాశాల యాజమాన్యం సత్కరించారు. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ మెర్సీగారి ఆధ్వర్యంలో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం వారు నిర్వహించారు. విభాగాధిపతి డాక్టర్ డాక్టర్ కే శ్రీలత, అధ్యాపకులు దీప్తి భార్గవ,అనూష,నిర్వహించారు.కళాశాల విద్యార్థి సంఘ నూతన కార్యవర్గ అధ్యక్షురాలుగా బిబిఎ మూడవ సంవత్సరమునకు చెందిన కుమారి జ్ఞాని జైన్,ఉపాధ్యక్షురాలుగా బిఎ మూడవ సంవత్సరంకు చెందిన దివ్య,కార్యదర్శిగా బీఎస్సీరెండవ సంవత్సరము నకు చెందిన లతిక ,ఉప కార్యదర్శిగా బిబిఎ మొదటి సంవత్సరమునకు చెందిన హైన్దవి ఎంపికయ్యారు.

# డిఎస్‌సి పేరుతో జరిగే సైబర్ మోసాలపై అప్రమత్తత



**– డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పరీక్షలు (డిఎస్‌సి) ఫలితాల నేపథ్యంలో, కొంతమంది,అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు సైబర్ నేరగాళ్లు ఫోన్ ద్వారా సంప్రదించి,మార్కులలో మార్పులు చేసి మీకు ఉద్యోగం వచ్చేలా చేస్తాము అంటూ తప్పుడు హామీలు ఇస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ డిఎస్‌సి పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఎవ్వరూ ఇటువంటి తప్పుడు ఫోన్లకు మోసపోవద్దు.ప్రభుత్వ నియామక పరీక్షలలో ఎటువంటి విధంగానూ డబ్బులు ఇచ్చి ఉద్యోగం పొందే అవకాశం ఉండదు.ఎవ్వరైనా ఇటువంటి ఫోన్లు చేస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలి అని,అందిన ఫిర్యాదులపై సదరు సైబర్ మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రజలు తమకు మాత్రమే కాకుండా, చుట్టు పక్కల వారికి కూడా ఇటువంటి మోసాల గురించి అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

# పోలవరం చదువుల రారాజులకు కొలుసు నితిన్ కృష్ణ వరాల జల్లు





**– చిన్నారులకు రూ,75వేలు సహాయం అందజేత**

**చాట్రాయి,మేజర్ న్యూస్ :** గత ఏడాది 2024 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు,చదువుల్లో బాగా రాణించిన వారికి,ఆర్థిక చేయూత నిస్తానని గత జనవరి 26 ప్రకటించిన ఎమ్, వెంకటేశ్వరరావు నేడు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు, నితిన్ సాయి కన్స్ట్రక్షన్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ అధ్యక్షతన రూ.75 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎమ్, వెంకటేశ్వరరావు,తమ గ్రామంలో తాను చదువుకున్న జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో నేడు రూ.75 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానుద్దేశించి నితిన్ కృష్ణ మాట్లాడుతూ,చదువుల్లో ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు ప్రోత్సాహకంగా వుండేందుకు ఆర్థిక చేయూత నిచ్చి,చదువుల్లో రాణిస్తున్న యువత పట్ల తనకున్న మక్కువను, ప్రేమను, వెంకటేశ్వరరావు చాటుకున్నారన్నారు. ఈ ఏడాది నుంచి చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు తన సొంత డబ్బును,వెచ్చించి, ఉన్నత చదువులకు ప్రోత్సాహకంగా అందించనున్నట్లు నితిన్ కృష్ణ పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యపట్ల ఉన్న ఆశక్తి,వారి కృషి, పట్టుదలను గుర్తించాలని మరింత మంది విద్యార్థులు మంచి చదువులు చదివేలా స్ఫూర్తిని కలిగించాలని భావించి వెంకటేశ్వరరావు నేను ఈ నిర్ణయం తీసుకున్నట్లు నితిన్ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది,కూటమి నాయకులు, ప్రసాదరావు,రమేష్, జయరాజు, అది, మాధవరావు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థానం అభివృద్దే నా ధ్యేయం

:చైర్మన్ మండవ రామకృష్ణ



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధి నా ధ్యేయంమని బుధవారం ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్ మండవ రామకృష్ణ అన్నారు.మండల పరిధి తోటపల్లి గ్రామంలో కొలువైయున్న దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ గా మండవ రామకృష్ణ, కమిటీ సభ్యులు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ తనకు ఈ చైర్మన్ పదవికి ప్రపోజ్ చేసిన రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీ పద్మ, నూజివీడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎస్ఎస్ బాబు,మడుపల్లి గోపాల్, సర్పంచులు చౌటపల్లి విక్టర్ బాబు, జలసోత్రం వంశీకృష్ణ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో దుగ్గిరాల బాలరావమ్మ తల్లి దేవాలయానికి విచ్చేసి,ప్రమాణ స్వీకారణ కార్యక్రమం, అన్న ప్రసాదము సేకరించారు.

### 8 ఏళ్లుగా చిల్డ్రన్ హెూమ్‌లో ఉంటున్న బాలుడి అప్పగింత



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 8 ఏళ్లుగా చిల్డ్రన్ హెూమ్‌లో ఉంటున్న బాలుడిని అతని బంధువులకు అప్పగించామని ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ,శక్తి టీం ఇన్చార్జి సిఐ ఎం.సుబ్బారావు అన్నారు.జిల్లాలో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం ఈ నెల 1వ తేదీ నుండి కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా ఎప్పటి వరకు 12 మంది బాల బాలికలను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. తాడేపల్లి కి చెందిన బాలుడు అతని మేనత్త కు బుధవారం సాయంత్రం శక్తి టీం పోలీసులు అప్పగించారు.

## గూట్లపాడు వృత్తి విద్యా శిక్షణార్థులకు అభినందనల పురస్కారం





**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కలెక్టరేట్‌లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, విద్యా విభాగం తరపున పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న 8 రకాల వృత్తి నైపుణ్య విద్యా కోర్సులకు సంబంధించిన ప్రదర్శనలు జరిగాయి. దీనిలో భాగంగా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు ,బీమా (బీఎఫ్ఎస్ఐ), సమాచార సాంకేతికం (ఐటీ/ఐటీస్) విభాగాల తరపున ప్రదర్శనలు ఇవ్వడానికి జిల్లా పరిషత్ హైస్కూల్ గూట్లపాడు నుండి కె. కుమార్ (బీఎఫ్ఎస ఐ), వి.మౌనిక (ఐటీ) ఆ విభాగాల విద్యార్థులతో ఎంపికయ్యారు. శాసన సభ్యుడు నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి,ఇతర ప్రముఖులు సందర్శించి, వీరికి ఉత్తమ ప్రదర్శనలకు గాను అభినందనలు తెలియజేశారు. దీనిలో భాగంగా గూట్లపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్. సత్యవాణి ,ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు వృత్తి విద్యా శిక్షణార్థులకు, విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీతమ్మ తీరుపై గౌడ,శెట్టిబలిజ టిడిపి నేతల ఆగ్రహం

**– అధిష్టానం న్యాయం చేయాలని డిమాండ్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం నియోజకవర్గంలో గౌడ, శెట్టిబలిజ టిడిపి నాయకులకు నామినేటెడ్ పదవులు, గుర్తింపు దక్కకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. స్థానిక సర్దార్ గౌతు లచ్చన్న కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి బీసీ నాయకులు బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గ కన్వీనర్ తోట సీతారామలక్ష్మి వ్యవహరిస్తున్న తీరుపై వారు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. "మా సమస్యలు చెబితే చూసుకుంటాను, చేస్తాను అని హేళనగా సమాధానమిస్తారు. కనీస మర్యాద చూపడం లేదు' అని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలు, సహకార బ్యాంకులు, దేవాలయాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో గౌడ,శెట్టిబలిజలకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని నాయకులు తెలిపారు. "టిడిపి అంటే బీసీల పార్టీ, కార్యకర్తే నాయకుడు అని చంద్రబాబు,లోకేష్ చెబుతుంటే, భీమవరంలో మాత్రం దీనికి విరుద్ధంగా జరుగుతోంది' అని మండిపడ్డారు.వైసిపి పాలనలో కేసులు పెట్టి హింసించినా పార్టీ కోసం కష్టపడ్డామని, ఇప్పటికీ నిర్లక్ష్యం చేయడం అన్యాయం అని వాపోయారు. "భీమవరంలో గౌడ, శెట్టిబలిజ కులాలకు దాదాపు 60 వేల ఓటర్లు ఉన్నారు. ఈ శక్తిని గుర్తించకపోతే, మేము నేరుగా చంద్రబాబు దృష్టికి విషయం తీసుకెళ్తాం. మాకు రావాల్సిన న్యాయం తప్పక సాధిస్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరవల్లి చంద్రశేఖర్, రాష్ట్ర శెట్టిబలిజ సాధికారిక కమిటీ డైరెక్టర్ బొక్క సూర్యనారాయణ (సూరిబాబు), రాష్ట్ర గౌడ సాధికారిక కమిటీ డైరెక్టర్ జంపన ధనరాజు, జిల్లా సాధికారిక కమిటీ కార్యదర్శి వీరమల్లు శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు కడలి మృత్యుంజయుడు, కడలి భాస్కరరావు, పాల మహేంద్ర, పడమట నరసింహమూర్తి, మల్లుల రామకృష్ణ, దంపన పోయిన ప్రకాష్, బొక్క శ్రీనివాసరావు, బొక్క కార్తీక్, బొక్క శివ, వీరమల్లు వెంకట్, వీరమల్లు నవీన్, గుడాల శీను, డిఎస్ఆర్ తదితర గౌడ, శెట్టిబలిజ నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకానికి అపూర్వ స్పందన

**– ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని హేళన చేయడమే వైసీపీ పని**
**– ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకానికి అపూర్వ స్పందన లభిస్తోందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీ శక్తి ప్రభుత్వానికి భారం కాదు, బాధ్యత అని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని అవహేళన చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుందని ఆయన మండిపడ్డారు.. దిగ్విజయంగా అమలవుతున్న స్త్రీ శక్తి పథకాన్ని చూసి కడుపుమంట తో ఓర్వలేకపోతుందని ఆయన మండిపడ్డారు.. నాలుగు రోజుల్లో 16, 60,032 మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు.. ఈ పథకం ద్వారా మహిళలకు రోజుకు రూ.6.30 కోట్లు లబ్ధి చేకూరుతుందన్నారు. ముఖ్యంగా ఆసుపత్రులకు, పుణ్య క్షేత్రాలకు వెళ్ళేవారు, చిరుద్యోగాలు చేసే మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు పై వైసీపీ నాయకులు వారి సలహాలు సూచనలు ఇవ్వాలే కానీ అక్కసుతో ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు.. మీడియా సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, జనసేన రవి, బోండా రాము నాయుడు, వీర మహిళ గుదె నాగమణి తదితరులు పాల్గొన్నారు..

# వరద పరిస్థితులు ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం

**– కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నంబర్ 1800 233 1077,94910 41419**
**– వేలేరుపాడులో 8328696546 కుక్కునూరు 8096274662తో కంట్రోల్ రూమ్‌లు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గోదావరి వరద ప్రవాహం, ఎగువ కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గోదావరి వరద ప్రభావం, పునరావాస కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉదయం 8.30 గంటల వరకు 107.8ఎం.ఎం వర్షపాతం నమోదు అయిందన్నారు.మొత్తం 28మండలాల్లో 22మండలాల్లో వర్షపాతం నమోదు అయిందని, కాగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం సాయంత్రం 7 గంటల సమయానికి 47 అడుగులకు చేరుకుం దన్నారు. మరో కొద్దిగంటల్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. అందుకు తగిన విధంగా సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. గోదావరి వరద ఉధృతిపై ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగంతో టెలికాన్ఫరెన్స్, విడియో కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తున్నామన్నారు. వరదల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. హెూం మంత్రి వంగాలపూడి అనిత చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. జిల్లాలో వరద తీవ్రత, సహాయ చర్యలను ఎప్పటికప్పుడు ఇంచార్జీ మంత్రి నాదెండ్ల మనోహర్ , గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,ఎంపీ పుట్టా మహేష్ కూడా పర్యవేక్షిస్తు న్నారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో జరుగుతున్న సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నా రన్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లో 1800 233 1077 ,94910 41419,వేలేరుపాడులో 8328696546, కుక్కునూరు 8096274662 తో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలి అన్నా, సమస్య ఉన్న కంట్రోల్ రూం దృష్టికి తీసుకు రావాలన్నారు. వేలేరుపాడు మండలంలో 9 గ్రామాలకు సంబంధించి 15 హేబిటేషన్లు వరద నీటిమూలంగా రోడ్డు రహదారి బ్లాక్ అయిందన్నారు. దీనిమూలంగా 946 కుటుంబాలకు చెందిన 2828 ప్రజలు ఇబ్బంది కలిగిందన్నారు.ఎద్దువాగు,టేకూరువాగు, తట్కూరు గొమ్ము, సుద్దగుంపు, నార్లవారంకాలనీ జంక్షన్, రుద్రమకోట,కోయిదా పిహెచ్‌సి పరిధిలో9మోటారు బోర్డులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# భారత్ జట్టుకు మేనేజర్‌గా ప్రశాంత్ నియామకంపై హర్షం

**– ప్రశాంత్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆసియా కప్ భారత జట్టుకు మేనేజర్‌గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పులపర్తి వెంకట ప్రశాంత్ నియమితులు కావడంపై పలువురు వక్తలు హర్షం ప్రకటించారు. ఎమ్మెల్యే అంజిబాబు క్యాంప్ కార్యాలయంలో ప్రశాంత్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రశాంత్ యూత్ నాయకులు కొప్పినిడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్ లకు ఇండియా టీమ్ కు ప్రశాంత్ నియమితులు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పదవితో భీమవరం ఖ్యాతిని మరోసారి పెంచుతున్నారని, రానున్న రోజుల్లో ప్రశాంత్ మరెంత ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎంతో ఉన్నత బాధ్యతలు చేపడుతున్న ప్రశాంత్ భారత్ జట్టుకు మేనేజర్ గా నియమితులు కావడం గర్వించదగ్గ విషయమన్నారు. దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయని అన్నారు. గునుపూడి జనసేన నాయకులు సుంకర దాసు, వడ్డీ మహేష్, తూటారపు రమేష్, యర్రంశెట్టి రాజేష్, పరశురాముడు, కొత్తపల మహేష్, పాశం హరిప్రసాద్, మిరియాల హరి,పైలా మహేష్, వింజరపు హేమంత్, మనోజ్, కతారి ప్రభాకర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళు న్నామన్నారు. దీంతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా అమలవుతున్నాయని చెప్పారు. దీంతోపాటూ ప్రజాసమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని, రానున్న కాలంలో మరిన్ని సమస్యలకు చెల్లుచీటి ఇచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు ఆయన ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి జరగడానికి సహకారం అందించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ బుధవారం మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్‌ని కలిసి వినాయక చవితి సంప్రదాయ పద్ధతిలో జరగడానికి సహాయ సహకారాలు అందించాలని కోరింది. అలాగే వినాయక మండపాల ఏర్పాటులో సింగిల్ విండో పర్మిషన్ అమలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్ లునాని , జిల్లా అధ్యక్షులు నారా శేషు , ప్రచార కార్యదర్శి రాజనాల రామచంద్ర రావు , జిల్లా ఉపాధ్యక్షులు చిదరబోయిన శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారుల సమన్వయకర్త మజ్జి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక సభ్యులు కట్నేని లక్ష్మీ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.